swarna sagaram_Swarna sagaram.qxd 4/13/2026 10:33 PM Page 1



తిరుపతి
చిత్తూరు నెల్లూరు అనంతపురం
విలేకరులు కావలెను
సంప్రదించండి : 9440352036

# ప్రతి నీటిబొట్టును పొదుపు చేయండి





## ఆకనాంబట్టలో మినీరాల్ వాటర్ ప్లాంటును ప్రారంభించిన

### క్యూబ్ రూట్స్ ఫౌండేషన్ రీజినల్ హెడ్ వసుంధర



పూతలపట్టు స్వర్ణసాగరం ఏప్రిల్ 13

త్రాగునీటిని ప్రతి నీటి బొట్టును పొదుపుగా వాడుకోవాలని క్యూబ్ రూట్స్ ఫౌండేషన్ మరియు తిరుమల హైవేస్ ప్రైవేట్ లిమిటెడ్ రీజినల్ హెడ్ వసుంధర అన్నారు వారి ఆర్థిక సహాయంతో నిర్మించినఆకనాంబట్టు గ్రామంలో సోమవారం మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభోత్సవానికి ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ రాబోయే తరానికి నీరు చాలా అవసరం నీటిని ఇప్పటినుండి మనం పొదుపుగా వాడుకుంటే నీటి సమస్య ఎక్కువ రాదన్నారు ప్రతి ఒక్కరుబాధ్యత వహించి నీటిని పొదుపుగా వాడుకోవాలి అన్నారు ఈ కార్యక్రమంలో క్యూబ్ రూట్స్ ఫౌండేషన్ మరియు తిరుమల హైవేస్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజర్ నాగరాజు అసిస్టెంట్ మేనేజర్ రవికుమార్ ఇంజనీర్ చందు సువర్ణ కుమార మాజీ సర్పంచ్ ఎంఎస్ మనీ గ్రామ పెద్దలు రవి. మనీ . శ్రీరాములు విశ్రాంతి బిఎస్ఎఫ్ గంగాధరం సెక్యూరిటీ గంగాధరం. చల్ల ముత్తు. జ్యోత నాగేంద్ర .త్యాగరాజులు ప్రసాద్.బాబు. రంజిత్.శివ. పూర్ణ తదితరులు పాల్గొన్నారు

# "కరకట్టను" "కరిగిస్తున్నారు"

**"అనంతపురం" గ్రామాన్ని "ముంచేస్తున్నారు"**

**ప్రజారక్షణ అంటే ఇదా?**

**పాత్రికేయ సమావేశంలో ప్రశ్నించిన వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షులు ఉప్పల శంకరయ్య గౌడ్**

తోటపల్లి గూడూరు స్వర్ణ సాగరం ఏప్రిల్ 13

తమ గ్రామం ఉప్పు కాలువ పొంగడం ద్వారా అధిక వర్షాలకు గ్రామంలోకి ఎల్లవ ప్రవాహం అరికట్టేందుకు ఏర్పరిచిన రక్షణ కరకట్ట వారి వారి అవసరాలకు మట్టిని తరలిస్తూ గ్రామాన్ని ముంచే విధంగా ప్రస్తుత పాలకులు ప్రయత్నిస్తున్నారని స్థానిక నేత వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షులు ఉప్పల శంకరయ్య గౌడ్ సోమవారంపాత్రికే సమావేశం నిర్వహించిప్రజల రక్షణ ఇదేనా అంటూ ప్రశ్నించారు దీనికి సంబంధించిన వివరాలను వెల్లడించారు. మండలంలోని వరకవిపూడి పంచాయతీ అనంతపురం గ్రామంలో 2004 సంవత్సరంలో అప్పటి మాజీముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి పాలనలో ఆనాటి మాజీ శాసనసభ్యులు ఆదాల ప్రభాకరరెడ్డి ఉప్పు కాలువ ప్రవాహం ఊరిలోకి రాకుండా గ్రామస్తుల సూచన మేరకు రక్షణ దిబ్బ కరకట్ట పటిష్టంగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆనాటి నుంచి గత మాజీ మంత్రి కాకాణిగోవర్ధన్ రెడ్డి పాలన వరకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేయడంతో పాటు గ్రామ లేఔట్లకు అవసరమైన మట్టిని దూరప్రాంతాల నుంచి తరలించుకోవడం జరిగిందన్నారు.ప్రస్తుత పాలకులు తమ ఇష్టానుసారం కర కట్ట మట్టిని తరలించ డంఅ ముక్కోవడం జరుగుతుం దన్నారు.ఈ కారణంగాతమ గ్రామానికి ముప్పు ఏర్పడింద న్నారు ఆదివారంరెవిన్యూ కార్యదర్శి ఏకంగా మట్టిని అనధికారికంగా తరలించుకొని పోవడమే కాకుండా రెవిన్యూ అధికారులు తనకు అనుమతులు ఇచ్చినట్లు చెప్పుకోవడం విచిత్రంగా ఉందన్నారుఈ విషయమై మండల తహసిల్దారుకు విజ్ఞాపన పత్రం అందజేశారు.ఈ విషయమై పూర్తి విచారణ జరిపి సదరు కార్యదర్శి పై చర్య తీసుకొని అనంతపురం గ్రామాన్ని కాపాడవలసిందిగా విజ్ఞప్తి చేశారు.జిల్లా కలెక్టర్ కూడా తమ గ్రామంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారుఈ మీడియా సమావేశంలో అనంతపురం గ్రామస్తులున్నారు





# ప్రభుత్వపరంగా స్మశానస్థలం కేటాయించాలి

## రెవిన్యూ అధికారులకు జనసేన పార్టీ విజ్ఞప్తి

వెంకటాచలం స్వర్ణ సాగరం ఏప్రిల్ 13





సర్వేపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని ఐదు కులాలవారు వినియోగించుకునే స్మశాన స్థలాన్ని ప్రభుత్వపరంగాకేటాయించాలని సర్వేపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్ నాయుడు ఏఎంసీ డైరెక్టర్ గుమ్మినేని వాణి భవాని నాయుడు రెవెన్యూ అధికారులకు విజ్ఞప్తి చేశారు.'నెల్లూరు జిల్లాలోని నెల్లూరు నగర నియోజకవర్గంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక నందు జిల్లా కలెక్టర్ నుకలిసి వినతి పత్రంఅందజేశారు సర్వేపల్లి నియోజకవర్గం సర్వేపల్లి గ్రామం ఏర్పడినప్పటి నుంచి సర్వేపల్లి గ్రామంలోని బలిజ చాకలి మంగలి కుమ్మరి యాదవ కులాలవారు వినియోగించుకునేటువంటి స్మశానం కొత్తగుంట ధోరువు పోరంబోకు ఈ కొత్త గుంట కింద 300 ఎకరాలు భూమి సాగు చేసుకునే పరిస్థితి అయితే సోమశిల జలాలు వర్షాలు లేనప్పుడు ఈ గుంటని నింపి పంటలు పండించుకుంటారు. వర్షాకాలం ఈ గుంట నిండిపోతే ఈ ఐదు కులాల వారు ఎవరైనా కాలం చెల్లితే వారికి అంత్యక్రియలు చేయాలంటే మోకా లోతు నీళ్లలో శవాన్ని తీసుకువెళ్లి ఎక్కడ గట్టు వుంటే అక్కడ పూడ్చే పరిస్థితి కాబట్టి జిల్లా కలెక్టర్ ఇక్కడకు వచ్చి పరిశీలించి ఒక మూడు ఎకరాలు ఈ పోరంబోకు స్థలాన్ని స్మశానానికి కేటాయించి ఈ ఐదు కులాల వారికి వినియోగించుకునేటువంటి మంచి స్మశానాన్ని ఏర్పాటు చేయాలని చెప్పి ఈరోజు సర్వేపల్లి నియోజకవర్గం జనసేన పార్టీ ఆధ్వర్యంలో కూటమిలో భాగంగా వినతి పత్రాన్ని అందించారు త్వరితగతిన దీనికి పరిష్కారం దొరుకుతుందని మేము పరిష్కరిస్తారని ఆశిస్తున్నట్లు తెలిపారుఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పినిశెట్టి మహేష్ పొట్లూరు సుబ్రహ్మణ్యం వెంకటాచల మండల కార్యదర్శి సంధులు శ్రీహరి మనుబోలు మండల ప్రధాన కార్యదర్శి శివరాత్రి సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# కెనరా బ్యాంక్ క్యాషియర్ గా ఎంపికైన పాఠశాల పూర్వ విద్యార్థినిభావన

## సన్మానించిన పాఠశాల ఉపాధ్యాయ బృందం







బుచ్చిరెడ్డిపాలెం స్వర్ణ సాగరం ఏప్రిల్ 13

శ్రీ గోపాలకృష్ణయ్య స్కూల్ బుచ్చిరెడ్డిపాలెం పాఠశాల పూర్వ విద్యార్థిభావన కెనరా బ్యాంక్ క్యాషియర్ గా సెలెక్ట్ అయిన సందర్భంగా భావనను పాఠశాలలో సోమవారం . కరస్పాండెంట్ నేల నూతల శ్రీధర్,శైలజ,ప్రిన్సిపాల్ సురేఖ. విద్యార్థినిని అభినందించి సన్మానించారు. ఈ సందర్భంగా భావన మాట్లాడుతూ తాను ఈ పాఠశాలలో నాలుగో తరగతి నుండి తొమ్మిదవ తరగతి వరకుచదివానని శ్రీధర్ సార్ మేడం ప్రోత్సాహంతోచదివానని తెలిపారు ప్రతివారికి లక్ష్యం ఉండాలని దానికోసంవిద్యార్థులు కష్టపడాఅన్నారు. ఈ కార్యక్రమంలో భావన తల్లిదండ్రులు ప్రిన్సిపాల్ సురేఖ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# యువరాజు నాయుడు నూతన గృహప్రవేశానికి హాజరైన టిడిపి నాయకులు

యువరాజు నాయుడు కి ఫ్లవర్ బొకే అందజేస్తున్న సోమశేఖర్ నాయుడు





ఐరాల , స్వర్ణ సాగరం ఏప్రిల్ 13

తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు యువరాజు నాయుడు నూతన గృహ ప్రవేశానికి హాజరైన టిడిపి నాయకులు. పూతలపట్టు నియోజకవర్గం లోని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు యువరాజు నాయుడు గృహప్రవేశ మహోత్సవ కార్యక్రమం కి హాజరై యువరాజు నాయుడు దంపతులను జిల్లాలోని పలువురు నాయకులు ఆశీర్వదించారు, ఈ కార్యక్రమంలో పూతలపట్టు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు జై కన్స్ట్రక్షన్ అధినేత మోతుకూరి సోమశేఖర్ నాయుడు,పొన్నూరు ఎమ్మెల్యే దూళిపాళ్ళ నరేంద్ర, చిత్తూరు నియోజకవర్గంలో సీనియర్ నాయకులు చేరుకురి వసంత్ కుమార్, చంద్రబాబు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# అధిక యూరియా వాడకంపై అవగాహన





ముత్తుకూరు: స్వర్ణ సాగరం

మండలం లోని మల్లూరు రైతు సేవా కేంద్రంలో అధిక యూరియా వాడకం వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆత్మ పీడీ ఏ.శారద, జిల్లా వనరుల కేంద్రం ఏడీఏ సి.మారుతీదేవి హాజరయ్యారు.ఈ సందర్భంగా పీడీ శారద మాట్లాడుతూ పంటలకు సిఫార్సు మేరకే యూరియా వాడాలని, అధిక వాడకం వల్ల చీడపీడల బెడద పెరిగి ఖర్చులు అధికమవుతాయని తెలిపారు. అలాగే నేల సారం తగ్గడంతో పాటు పర్యావరణానికి హాని కలుగుతుందని హెచ్చరించారు.ఏడీఏ మారుతీదేవి మాట్లాడుతూ నానో యూరియా, అజటోబాక్టర్, అజోస్పైరిలం వంటి జీవ ఎరువుల వినియోగంతో యూరియా వాడకాన్ని తగ్గించవచ్చని సూచించారు. పచ్చిరొట్ట ఎరువులు, నవధాన్యాల వినియోగాన్ని కూడా ప్రోత్సహించారు.మండల వ్యవసాయ అధికారి జ్యోత్స్న రాణి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి నినాదాలు చేశారు. కార్యక్రమంలో వీఏఏ జగదీష్, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# ముత్తుకూరుకు ఎస్ఐగా డీవీ కొండారెడ్డి

ముత్తుకూరు.. స్వర్ణ సాగరం



ముత్తుకూరు పోలీస్ స్టేషన్‌కు నూతన సబ్‌ఇన్‌స్పెక్టర్‌గా డీవీ కొండారెడ్డి బాధ్యతలు స్వీకరించారు. గుంటూరు జిల్లా నుంచి బదిలీపై ముత్తుకూరుకు వచ్చిన ఆయన, సోమవారం అధికారికంగా పదవీ బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా కొండారెడ్డి మాట్లాడుతూ, శాంతి భద్రతల పరిరక్షణకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తానని తెలిపారు. ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువయ్యేలా చర్యలు తీసుకుంటానన్నారు. నేరాల నియంత్రణలో కఠిన చర్యలు చేపట్టి, ప్రజల సహకారంతో సమర్థవంతంగా విధులు నిర్వర్తిస్తానని చెప్పారు. స్థానికులు, పోలీస్ సిబ్బంది నూతన ఎస్ఐకి శుభాకాంక్షలు తెలిపారు.

swarna sagaram_Swarna sagaram.qxd 4/13/2026 10:33 PM Page 2



# కమ్యూనిస్టు కృషితో పద్మా నగర్‌కు శ్మశాన వాటిక మంజూరు



**రేణిగుంట స్వర్ణ సాగరం ఏప్రిల్ 13**

రేణిగుంట మండలం జీ పాలెం పంచాయతీ పద్మా నగర్‌లో సుమారు 35 ఏళ్లుగా నివాసం ఉంటున్న ప్రజలు, ఎవరైనా మరణిస్తే అంత్యక్రియలు నిర్వహించడానికి తీవ్ర ఇబ్బందులు పడేవారు. గతంలో కిలోమీటర్ల దూరంలో ఉన్న అర్జునవాడ శ్మశాన వాటికకు వెళ్లాల్సి వచ్చేది. ఈ సమస్య పరిష్కారం కోసం గత ఐదేళ్లుగా కమ్యూనిస్ట్ పార్టీ నేతృత్వంలో స్థానిక ప్రజలు సంఘంగా ఏర్పడి అనేక ధర్నాలు, పోరాటాలు నిర్వహించారు. ఒక ఎకరా భూమి మంజూరు. ప్రజా గొంతుకను వినిపిస్తూ చేసిన ఈ పోరాటానికి ప్రభుత్వం దిగివచ్చింది. పద్మా నగర్ గ్రామస్తుల కోసం ప్రత్యేకంగా ఒక ఎకరా భూమిని శ్మశాన వాటిక కోసం కేటాయిస్తూ నిర్ణయం తీసుకుంది. తమ గ్రామానికి ప్రత్యేక శ్మశాన వాటిక మంజూరు కావడం పట్ల పద్మా నగర్ ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ విజయం కేవలం కమ్యూనిస్ట్ పార్టీ పోరాట పటిమ వల్లే సాధ్యమైందని, ఐక్యంగా ఉంటే ఏదైనా సాధించగలమని ఈ సంఘటన నిరూపించిందని స్థానిక నాయకులు పేర్కొన్నారు. కమ్యూనిస్టు నాయకులు ప్రత్యేకించి ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి కి, రెవెన్యూ డిపార్ట్‌మెంట్ అధికారులకు, పద్మా నగర్ ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ, ప్రభుత్వం కేటాయించిన ఈ ఒక ఎకరా భూమిని తక్షణమే పద్మా నగర్ పేరుతో రిజిస్ట్రేషన్ చేయించి గ్రామానికి పూర్తిస్థాయిలో కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పద్మా నగర్ ప్రజలు, సిపిఐ వైయస్ మణి, కార్తీక్, సెల్వా, అమ్ములు, రసూల్, శివగామి, అమ్ములు, మనీ, విక్రమ్, హరికృష్ణ, లక్ష్మి, మొదలైనవారు పాల్గొన్నారు.

## స్వర్ణసాగరం ఎఫెక్ట్
# శ్యామసుందరపురంలో పారిశుధ్య పనులు



**కోట స్వర్ణసాగరం ఏప్రిల్ 13**

కోట మండలం అల్లారెడ్డి శ్యామసుందరపురం కాలనీలో ఎట్టికేలకు సోమవారం పారిశుధ్య పనులు ప్రారంభం అయ్యాయి. ఏప్రిల్ 11వ తేది స్వర్ణసాగరం దినపత్రికలో ప్రచురితం అయిన శ్యామసుందరపురం కాలనీలో పడకేసిన పారిశుధ్యం అనే వార్తకు టీడీపీ నేత నల్లపరెడ్డి వినోద్ కుమార్ రెడ్డి స్పందించారు.వినోద్ కుమార్ రెడ్డి స్థానిక పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్ కు సమస్య గురించి వివరించి వెంటనే సమస్యను పరిష్కరించాలని తెలిపారు.ఈ నేపథ్యంలో సోమవారం పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్ తమ పంచాయతీ కార్మికులతో కాలనీలో పారిశుధ్య పనులు ప్రారంభించారు.ఈనేపథ్యంలో వెంటనే స్పందించి సమస్యకు పరిష్కారం చూపిన వినోద్ కుమార్ రెడ్డికి,పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్ కు ధన్యవాదాలు తెలిపారు.

# మంచి మనసున్న వ్యక్తిని కోల్పోయాం -టీడీపీ నేత షేక్ జలీల్ అహ్మద్

**కోట స్వర్ణసాగరం ఏప్రిల్ 13**



కోట మండలం కోటలోని ఆకు తోట వీధిలో నివాసం ఉంటున్న తెలుగుదేశం పార్టీ నాయకులు గూడూరు కిరణ్ తండ్రి గూడూరు రాజయ్య ఆదివారం స్వర్గస్తులయ్యారు.ఈ నేపథ్యంలో టీడీపీ నాయకులు జిల్లా మైనారిటీ అధ్యక్షులు షేక్ జలీల్ అహ్మద్ సోమవారం రాజయ్య భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా టీడీపీ నేత జలీల్ అహ్మద్ మాట్లాడుతూ ఎంతోమంచివారు,మృదుస్వభావి కీర్తిశేషులు మంచి మనసున్న వ్యక్తి గూడూరు రాజయ్య ఆకస్మిక మరణం చాలా బాధాకరం అని ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని,వారి కుటుంబ సభ్యులకు తమకు ఎప్పుడు కష్టం వచ్చినా తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని అధైర్య పడద్దని వారికి మనో ధైర్యాన్ని ఇచ్చారు.జలీల్ అహ్మద్ వెంట ఎంపీటీసీ సభ్యులు దారా సురేష్,శంషుద్దీన్,మండలం ప్రధాన కార్యదర్శి తిరుమల శెట్టి కోటేశ్వరరావు, మైనార్టీ నాయకులు నౌసాద్ బాష ఉన్నారు.

# గణనాధుని సేవలో పాట్నా హైకోర్టు న్యాయమూర్తి అనుపమ చక్రవర్తి

స్వామి వారి చిత్రపటం అందజేస్తున్న ఆలయ సూపర్డెంట్ వాసు



**కాణిపాకం, స్వర్ణ సాగరం ఏప్రిల్ 13**

కాణిపాక స్వామివారిని దర్శించుకున్న పాట్నా హైకోర్టు న్యాయమూర్తి. కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారిని దర్శించుకున్న పాట్నా హైకోర్టు న్యాయమూర్తి అనుపమ చక్రవర్తి , కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకున్నారు, ఆలయ అధికారులు వీరికి స్వాగతం పలికి దర్శనం ఏర్పాట్లు చేసి అనంతరం ఆశీర్వాద మండపంలో వేదపండితులచే ఆశీర్వాదం చేయించి స్వామివారి తీర్థప్రసాదాలు చిత్రపటాన్ని అందజేసిన ఆలయ సూపర్డెంట్ వాసు, ఈ కార్యక్రమంలో టెంపుల్ ఇన్స్పెక్టర్ రవి, చిత్తూరు జిల్లా కోర్టు సిబ్బంది, తదితరులు ఉన్నారు.

# 19 నఅపస్మా రాష్ట్ర జనరల్ బాడీ మీటింగ్ సమావేశ ఏర్పాట్లపై సమీక్ష సమావేశం





**నెల్లూరు స్వర్ణ సాగరం ఏప్రిల్ 13**

నెల్లూరు జిల్లాఆంధ్రప్రదేశ్ అపస్మా నిర్వహించిన 12వ సర్వసభ్య సమావేశానికి ఏర్పాటును పరివేక్షించడానికి రాష్ట్ర అధ్యక్షులు కే తులసి విష్ణు ప్రసాద్ రాష్ట్ర స్టేట్ సీనియర్ ఉపాధ్యక్షులు శ్రీ య వి సుబ్బారెడ్డి రాష్ట్ర ఉపాధ్యక్షులు సిహెచ్వి రమణారెడ్డి రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ ప్రభాకర్ రాష్ట్ర డిస్పేరియా కమిటీ మెంబర్ జి మాలకొండ రెడ్డి రాష్ట్ర అడ్వైజర్ వెంకటరామయ్య జిల్లా అధ్యక్షులు ఎన్ శ్రీధర్ జిల్లా కార్యదర్శి ఎస్ రామ్మోహన్ రెడ్డి కోశాధికారి టీవీ కృష్ణారావు గౌరవాధ్యక్షులు రవీందర్ రెడ్డి టౌన్ అధ్యక్షులు ఏ వెంకటేశ్వర రెడ్డి హరినాథ్ శివ అంకిరెడ్డి నరేష్ నారాయణ స్వామి అభిషేక్, రాజేంద్ర మద్దుర భాస్కర్ రెడ్డి ఈ కార్యక్రమానికిహాజరైనట్లు తెలిపారు.ఈ సమావేశానికి రాష్ట్రంలోని 28 జిల్లాల నుండి ప్రతినిధులు హాజరవుతున్నా రన్నారు. రాష్ట్రంలో 70 లక్షల మంది పాఠశాల విద్యార్థులలో దాదాపు 40 లక్షల మంది విద్యార్థులు ప్రైవేట్ స్కూల్లో చదువుతున్నారు. ప్రతి సంవత్సరము నిర్వహించే ఈ జనరల్ బాడీ సమావేశంలో ప్రవేట్ పాఠశాల ఎదుర్కొంటున్న సమస్యలు రాష్ట్ర ప్రభుత్వ అధికారులతోనూ సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతామని రాష్ట్ర అధ్యక్షులు శ్రీ తులసి విష్ణు ప్రసాద్ తెలియజేశారు ఈ సమావేశం ఏప్రిల్ 19 నిర్వహించడం జరుగుతుందని ఈ సమావేశానికి అన్ని జిల్లాల నుంచి అన్ని జిల్లాల నుంచి ప్రతినిధులు అందరూ తరలిరావాలని తెలియజేశారు విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలలు ఉన్నారని అత్యుమైన అత్యుత్తమైన ఫలితాలతో ప్రైవేట్ పాఠశాలలు ముందుగా సాగుతున్నాయని అని తెలియజేశారు ప్రతి సంవత్సరం నిర్వహించే ఈ జనరల్ బాడీ సమావేశంలో ప్రవేట్ పాఠశాలలు ఎదుర్కొంటున్న సమస్యలను సమన్వయము చేసుకొంటూ అధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుంది.ఈ నెల 19 వ తేదీన జరిగే సర్వ సభ్య సమావేశానికి ప్రతినిధులు కరెస్పాండెంట్స్ అందరూ తరలి రావాలని తెలియజేసారు.

# స్వార్థపూరిత రాజకీయాలు మానుకొని ప్రజా శ్రేయస్సుకు సహకరించండి

**-కోట ఎంపీటీసీలు**

**కోట స్వర్ణసాగరం ఏప్రిల్ 13**



కోట మండలం కోట దళితవాడలో ప్రజా శ్రేయస్సును దృష్టిలో పెట్టుకొని నూతనంగా నిర్మిస్తున్న హెల్త్ సెంటర్ ను ఆపించడానికి కొంతమంది స్వార్థపూరిత రాజకీయాలు చేస్తున్నారని,స్వార్థపూరిత రాజకీయాలు మానుకుని ప్రజా అభివృద్ధికి సహకరిస్తే బాగుంటుంది అని ఎంపీటీసీలు షేక్ శంషుద్దీన్,దారా సురేష్ లు అన్నారు.సోమవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో జరిగిన గ్రీవెన్స్ డే కార్యక్రమంలో తహసిల్దార్ జయ జయ రావు కు హెల్త్ సెంటర్ నిర్మాణ విషయంపై విచారణ జరిపి నిర్మాణ పనులు జరిగేలా చర్యలు తీసుకోవాలని వినతి పత్రం అందించారు.ఈ సందర్భంగా ఎంపీటీసీలు,దారా సురేష్,షేక్ శంషుద్దీన్ లు మాట్లాడుతూ కోట దళితవాడ, నార్త్ గిరిజన కాలనీ, దామరగుంట గిరిజన కాలనీలలో సుమారు 1000 కుటుంబాల నిరుపేదలు నివసిస్తున్నారని, వారి అభ్యర్థన మేరకు గూడూరు శాసనసభ్యులు డాక్టర్ పాశం సునీల్ కుమార్ పేద ప్రజలకు హెల్త్ సెంటర్ ను నిర్మించాలని 36 లక్షల రూపాయల నిధులతో హెల్త్ సెంటర్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయించారన్నారు. అందరికీ అనుకూలంగా ఉంటుందని స్థానిక తహసిల్దార్ జయ జయ రావు దళితవాడలోని ప్రభుత్వ స్థలాన్ని కేటాయించడం జరిగిందన్నారు. హెల్త్ సెంటర్ నిర్మాణ పనులు ప్రారంభిస్తున్న సమయంలో కొంతమంది స్వార్థ రాజకీయాలతో ప్రజలకు ఉపయోగపడే హెల్త్ సెంటర్ ను ఆపించాలని హెల్త్ సెంటర్ లేకుండా చేయడానికి కుట్రలు పన్నుతున్నారని అన్నారు. స్వార్థ రాజకీయాలను మానుకొని ప్రజలకు ఉపయోగపడే పనులు చేయడం మంచిదని అన్నారు. ప్రస్తుతం హెల్త్ సెంటర్ నిర్మిస్తున్న స్థలం అన్నిటికీ అనుకూలంగా ఉంటుందని,హెల్త్ సెంటర్ నిర్మాణానికి ఎలాంటి ఆటంకాలు అక్కడ లేవని,అన్ని అనుమతులతో హెల్త్ సెంటర్ ను నిర్మిస్తున్నామన్నారు.ఈ విషయంపై విచారణ జరిపి హెల్త్ సెంటర్ నిర్మాణానికి సహకరించాలని ఎంపీడీవోకు వినతిపత్రం అందించడం జరిగింది అన్నారు.ఈ కార్యక్రమంలో మీజూరు మధు బాబు,నీలేష్ ఉన్నారు.

# పల్లం హై స్కూల్‌లో విద్యార్థుల సాధికారత సదస్సు ఘనంగా నిర్వహణ



**స్వర్ణ సాగరం ఏర్పేడు**

ఎర్పేడు మండలం పల్లం హై స్కూల్‌లో విద్యార్థుల మానసిక దృఢత్వం, ఆత్మవిశ్వాసం పెంపొందించే లక్ష్యంతో వ్యక్తిగత సాధికారత సదస్సు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని శ్రీ దాక్షాయణి పార్వతి సమేత సిద్ధేశ్వర స్వామి వారి ఆలయ ధర్మకర్త, శ్రీకాళహస్తి నియోజకవర్గానికి చెందిన గంగలపూడి గిరిధర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు.

సదస్సుకు ప్రముఖ మోటివేషన్ స్పీకర్ రవి రాజు ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రేరణాత్మక ప్రసంగం చేశారు. జీవితంలో స్పష్టమైన లక్ష్యాన్ని నిర్దేశించుకోవడం, కష్టాలను ధైర్యంగా ఎదుర్కోవడం, సానుకూల దృక్పథంతో ముందుకు సాగడం ఎంతో ముఖ్యమని వివరించారు. అలాగే విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, స్వీయ నియంత్రణ, నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాల్సిన అవసరాన్ని తెలియజేశారు. చదువులో క్రమశిక్షణ, పట్టుదల ఉంటేనే ఉన్నత శిఖరాలకు చేరుకోగలమని ప్రేరేపించారు.ఈ సందర్భంగా గంగలపూడి గిరిధర్ రెడ్డి పల్లం హై స్కూల్‌కు చెందిన సుమారు 475 మంది విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు మరియు ఇతర విద్యా పరికరాలను పంపిణీ చేశారు.కార్యక్రమంలో గంగలపూడి అజయ్ కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆనంద్, నిర్వహణ సమితి సభ్యులు, ఉపాధ్యాయులు మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# అంబేద్కర్ జయంతిన మహిళల స్వచ్ఛభారత్



**రేణిగుంట స్వర్ణ సాగరం ఏప్రిల్ 13**

ఎస్ ఎన్ పురంలో మహిళల ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించారు. భారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం వద్ద దీపాలు వెలిగించి ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మహిళలు సామాజిక సమానత్వం, స్వచ్ఛత, అభివృద్ధి పట్ల తమ సంకల్పాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర బీసీ సంక్షేమ డైరెక్టర్ తేజోవతి జీపాలెం, మాట్లాడుతూ గ్రామ మహిళల సామాజిక చైతన్యాన్ని అభినందిస్తూ, ఇలాంటి కార్యక్రమాలు సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఓబీసీ నాయకులు ఆనంద్, జయమ్మ, సుమతి, భారతి జ్యోతి, సెల్వి, ఉమా, రాజకుమార్, వాణి, తంగమ్మ, చంబర్థి, మౌనిక, సుమ తదితరులు పాల్గొన్నారు.

# నందీశ్వరుడుపై సంగమేశ్వరుడి విహారం



**మనుబోలు,స్వర్ణ సాగరం :**

సంగమేశ్వరుని బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం రాత్రి నంది సేవ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. శివపార్వతులను నంది వాహనంపై కొలువు తీర్చి అర్చకులు ఫణీంద్ర శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు.ట్రాక్టర్ పై ఉంచి విద్యుత్ దీపాలతోను పూలతోను అలంకరించారు. తప్పట్లు బ్యాండ్ మేళం డీజే తో పాటు కీలుగుర్రాలు వంటి సాంస్కృతిక కార్యక్రమాలతో గ్రామోత్సవం వైభవంగా సాగింది. భక్తులు తమ ఇళ్ల వద్ద పందిళ్లు వేసి ఉభయము ఇచ్చారు.కాయ కర్పూరాన్ని సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.

# నేడు చిట్వేలిలో డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ జయంతి సందర్బంగా రక్తదాన శిభిరం ఏర్పాటు

**స్వర్ణసాగరం ,చిట్వేలి**




భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా, సేవా కార్యక్రమాల్లో భాగంగా తిరుపతి జిల్లా చిట్వేలి మండలం లో రక్తదాన శిబిరం నిర్వహించనున్నట్లు అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ ప్రతినిధులు మరియు స్థానిక స్వచ్ఛంద సంస్థల సభ్యులు తెలిపారు. తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారులకు అండగా నిలవడం లక్ష్యంగా చిట్వేలిలో అంబేద్కర్ సర్కిల్ నందు ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 వరకు ఈ శిబిరం ఏర్పాటు చేయబడుతుందని, ఈ విషయాన్ని కమిటీ సభ్యులు తెలిపారు.


స్వర్ణసాగరం
జాతీయ తెలుగు దినపత్రిక

# ఇంటర్ ఫలితాల్లో మెరిసిన మైనార్టీ ఒకేషనల్ జూనియర్ కళాశాల

- నూరు శాతం ఉత్తీర్ణత.. అంతా ఏ గ్రేడ్ లోనే పాస్
- జిల్లా టాప్ లో గురుకుల కళాశాల
- ప్రిన్సిపల్,సిబ్బందికి ప్రత్యేక అభినందనల వెల్లువ

**స్వర్ణ సాగరం డోర్నకల్ ఏప్రిల్ 13:**

ఇంటర్మీడియట్ ఫలితాల్లో డోర్నకల్ మైనార్టీ ఒకేషనల్ గురుకుల రెసిడెన్షియల్ బాలికల జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబర్చారు.విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించి అందరి ప్రశంసలు అందుకున్నారు .మొత్తం కళాశాలలో 101మంది విద్యార్థులు ఉండగా మొదటి విద్యార్థులు 51,సెకండ్ ఇంటర్ 50 విద్యార్థులున్నారు.అంతా కూడా ఏ గ్రేడ్ లో ఉత్తీర్ణత సాధించంటంపై ప్రిన్సిపల్ దాసరి స్వప్న హర్షం వ్యక్తం చేశారు.జిల్లా వ్యాప్తంగా వచ్చిన ఫలితాల్లో ఈ గురుకుల కళాశాల టాప్ స్థానం దక్కించుకున్నామని, క్రమశిక్షణతో కూడిన బోధన,నిబద్ధతతో పనిచేసిన అధ్యాపక బృందం,విద్యార్థుల కృషి కలిసి ఈ విజయానికి కారణమయ్యాయని తెలిపారు.కాగా పరీక్షలకు హాజరైన ప్రతి విద్యార్థి ఏ గ్రేడ్‌లోనే ఉత్తీర్ణత సాధించటంతో పాటు 490/500 ఫస్ట్ ఇయర్ ఎంఎల్ టి ఎస్.కె షాకిర,ఎస్.కె సల్మా, ఎం పి హెచ్ డబ్ల్యు ఎస్.కె రిజ్వాన,సెకండ్ ఇయర్ ఎంపిహెచ్డబ్ల్యు విద్యార్థులు ఎస్.కె హుమీరా 982/1000,ఎస్డి రిజ్వాన 980/1000 టాప్ లో నిలిచారు. హర్షం వ్యక్తం చేస్తూ,కళాశాల ప్రిన్సిపల్ సిబ్బందికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. క్రీడలు, సాంస్కృతిక,యోగ, మానసిక ,శారీరక దృఢత్వానికి శిక్షణ అందించడంతో పాటు ఈ ఏడాది రిపబ్లిక్ డే సందర్భంగా జిల్లా కేంద్రంలో తమ విద్యార్థుల సంస్కృతిక ప్రదర్శనకు అప్పటి కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ప్రశంస పత్రంతో అభినందించారని ఆమె తెలిపారు.విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తున్న ఈ గురుకుల విద్యా విధానాన్ని తల్లిదండ్రులు ప్రశంసించారు. రానున్న రోజుల్లో ఇలాంటి అద్భుత ఫలితాలు సాధిస్తూ మరింత మంది విద్యార్థులకు ఆదర్శంగా నిలవాలని స్థానికులు ఆకాంక్షిస్తున్నారు.




# 100 శాతం పన్ను వసూళ్ల లక్ష్యాన్ని చేరుకున్న నాయుడుపేట ఏ.ఎం.సి

## నాయుడుపేట ఏ.ఎం.సీ పన్నుల విషయంలో సహకరించిన రైతులకు కృతజ్ఞతలు.

## జనసేన పార్టీ,నాయుడుపేట ఏ.ఎం.సీ చైర్మన్ ఉయ్యాల ప్రవీణ్.

**స్వర్ణ సాగరం (నాయుడుపేట)ఏప్రిల్ 13.**

2025-26 ఆర్థిక సంవత్సరం గాను తిరుపతి జిల్లా నాయుడుపేట అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ నూరు శాతం పన్ను వసూళ్ల లక్ష్యాన్ని అధిగమించినట్లు నాయుడుపేట ఏఎంసీ చైర్మన్,జనసేన పార్టీ సూళ్లూరుపేట నియోజకవర్గ ఇన్చార్జి ఉయ్యాల ప్రవీణ్ తెలిపారు.సోమవారం స్థానిక ఏఎంసీ కార్యాలయంలో జరిగిన సాధారణ సమావేశంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఏఎంసీ చైర్మన్ ఉయ్యాల ప్రవీణ్ మాట్లాడుతూ 2025-26 ఆర్థిక సంవత్సరంలో గాను నాయుడుపేట ఏఎంసి 380.00 లక్షల రూపాయల పన్ను వసూలు చేయాల్సి ఉండగా 393.73 లక్షల రూపాయల పన్నులను వసూలు చేయడంతో ఆ యొక్క లక్ష్యాన్ని అధిగమించినట్లు ఏఎంసీ చైర్మన్ ప్రవీణ్ తెలియజేశారు. అంతేకాకుండా అగ్రికల్చర్ మార్కెటింగ్ కమిటీ పన్నుల విషయంలో వసూలు లక్ష్యాన్ని అధిగమించడంలో సహకరించిన ఏఎంసీ సిబ్బందికి,డైరెక్టర్లకు, రైతులకు,రైస్ మిల్లర్లకు,మార్కెట్ లైసెన్స్ హోల్డర్లకు,ధాన్యం వ్యాపారులకు ఈ సందర్భంగా ఆయన అభినందనలు తెలియజేశారు. నాయుడుపేట అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ అభివృద్ధికి సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ కిలారి గోపాలకృష్ణ, డైరెక్టర్లు గోను బాబు, కాటూరు కోటేశ్వరరావు, రాయపు కస్తూరి అమ్మ,కామిరెడ్డి కేశవరెడ్డి, సిహెచ్ వేణయ్య,బైనా సుబ్రహ్మణ్యం రెడ్డి,తుపాకుల కన్నెమ్మ,సంచి కృష్ణయ్య,పాలూరు భాస్కర్,వ్యవసాయ శాఖ ఏడి నాగార్జునసాగర్,గ్రేడ్ 1 కార్యదర్శి జిఎస్ ప్రసాద్, సహాయ కార్యదర్శి వి వెంకటేశ్వర్లు,ఏఎంసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ షిరిడి సాయినాధునికి ధాన్యం వితరణ



**మనుబోలు స్వర్ణసాగరం:**

మనుబోలు గ్రామంలోని శ్రీ షిరిడి సాయిబాబా మందిరానికి సోమవారం పిడూరు గ్రామ మాజీ సర్పంచ్ మన్నెమాలసాయిమోహన్ రెడ్డి, ఆయన సోదరుడు నిరంజన్ రెడ్డి లు మందిరంలో ప్రతి గురువారం నిర్వహిస్తున్న అన్నప్రసాద సమర్పణ కార్యక్రమం వినియోగం కొరకు 822 కిలోల ధాన్యాన్ని అందచేశారు.వీరి వితరణ పట్ల మందిరకమిటీ సభ్యులు సాయిభక్తులు మాట్లాడుతూ శ్రీ షిరిడీ సాయినాధుని ఆశీస్సులు వీరి కుటుంబాలకు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటూ ధన్యవాదాలు తెలియచేశారు.

# ఘనంగా కామిదొడ్డి గంగమ్మ జాతర

## అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే అమర్

**స్వర్ణసాగరం బైరెడ్డిపల్లి ఏప్రిల్ 13:-**



చిత్తూరు జిల్లా పలమనేరు నియోజకవర్గం బైరెడ్డిపల్లి మండలంలోని పెద్ద చల్లారిగుంట పంచాయతీ పరిధిలో గల కామి దొడ్డి గంగమ్మ జాతర ఆదివారం ఘనంగా జరిగింది. ఏటా అత్యంత వైభవంగా నిర్వహించే ఈ జాతరకు స్థానిక ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా జాతర నిర్వాహకులు ఎమ్మెల్యేను ఘనంగా ఆహ్వానించడంతో పాటు దర్శనానంతరం తీర్థ ప్రసాదాలను అందజేసి సన్మానించారు. ఆ గంగమ్మ తల్లి చల్లని చూపుతో వర్షాలు విరివిగా కురిసి పంటలు బాగా పండాలని అందరూ సుఖశాంతులతో ఉండేలా ఆ అమ్మవారి కృపాకటాక్షాలు మనపై చూపాలని వేడుకున్నట్లు ఎమ్మెల్యే తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు పలమనేరు మార్కెట్ కమిటీ చైర్మన్ రాజన్న, బైరెడ్డిపల్లి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కిషోర్ గౌడ, యువ నాయకులు భువనచంద్ర గౌడ్ తదితరులు ఉన్నారు.

# బంగారుపాలెం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ధరణి నాయుడు జన్మదిన వేడుకలు





**బంగారుపాలెం.స్వర్ణసాగరం. ఏప్రిల్ 12**

చిత్తూరు జిల్లా నియోజకవర్గ బంగారుపాలెం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఎన్ పి ధరణి ప్రసాద్ జన్మదిన వేడుకలు బంగారుపాళ్యం మండలంలో పూతలపట్టు ఎమ్మెల్యే మురళి మోహన్, మండల తెలుగుదేశం పార్టీ గౌరవ అధ్యక్షులు ఎన్ పి జయప్రకాష్ నాయుడు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ముందుగా బంగారుపాళ్యం టోల్ ప్లాజా వద్ద నుండి కార్లతో భారీ ర్యాలీ ద్వారా కేజీ సత్రం వద్ద బంగారుపాళ్యం మండల క్లస్టర్ ఇంచార్జి వెంకటాపురం మోహన్ నాయుడు, రవి, లోక నాయుడు,ఆధ్వర్యంలో భారీ కేక్ కట్ చేసి పూల మాలలు వేసి ధరణి ప్రసాద్ కు జన్మదిన వేడుకలు తెలియజేసారు అనంతరం తుంబకుప్పం గ్రామం నందు రమేష్,గిరి,చిన్నయ్య, హరి బంగారుపాళ్యం మండల కేంద్రంలో మండల పార్టీ ఉపాధ్యక్షులు లోకనాథ నాయుడు, హేమచంద్ర నాయుడు, జనార్దన్ గౌడ్, రాధ కృష్ణ,మొగిలి గ్రామం లో మంజునాథ్,ధనంజయ నాయుడు, బాలసుబ్రమణ్యం,శివ, ప్రసాద్టేకుమంద ఎగ్గిడి భాస్కర్, మణి,చిరంజీవి, ఇతర టిడిపి నాయకులు రాగిమానుపెంట గ్రామ పంచాయతీ నందు బూత్ ఇంచార్జి బాలకృష్ణ నాయుడు, నాగరాజు నాయుడు,బి ఎల్ కండిగ సుధాకర్ నాయుడు ఆధ్వర్యంలో భారీ కేక్ కట్ చేసి సాలవ కప్పి సన్మానించారు అనంతరం ఈ కార్యక్రమంలో ఎన్ పి జయచంద్ర నాయుడు,ఎర్రండ్లపల్లి కోకా ప్రకాష్ నాయుడు,అశోక్,కుప్పాల మురళి,జనసేన నాయకులు బాల, కిషోర్, కుమార్,తగ్గువారిపల్లి చరణ్,షబీర్,మహేష్,విజయ్ మండల టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# సంత గేటు దారి అంతరాయ రహితంగా మార్చిన సీఐ ఎస్ జయచంద్ర



**రేణిగుంట స్వర్ణ సాగరం ఏప్రిల్ 13**

పట్టణంలోని శ్రీనివాస కాలేజీ దారి బ్రిడ్జిని తాత్కాలికంగా మూసివేయడంతో తలెత్తిన ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించేందుకు పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టారు. ప్రత్యామ్నాయ మార్గమైన సంత గేటు వద్ద వాహనదారులకు ఎలాంటి అంతరాయం కలగకుండా అర్బన్ సీఐ జయచంద్ర నేతృత్వంలో ప్రత్యేక ఏర్పాట్లు చేసారు. బ్రిడ్జి మూసివేత మే 12 వరకు కొనసాగనున్న నేపథ్యంలో, సంత మార్గంలో వాహనాల రద్దీ విపరీతంగా పెరిగింది. ముఖ్యంగా రైల్వే గేట్ పడిన సమయంలో వాహనాలు కిలోమీటర్ల మేర నిలిచిపోతుండటంతో, సీఐ జయచంద్ర స్వయంగా రంగంలోకి దిగి పరిస్థితిని సమీక్షించారు. సంత గేటు వద్ద, మలుపుల వద్ద ట్రాఫిక్ క్రమబద్ధీకరించేందుకు అదనపు పోలీస్ సిబ్బందిని, హోంగార్డులను నియమించారు. రైల్వే గేట్ తీసిన వెంటనే వాహనాలు ఒకదాని వెనుక ఒకటి క్రమపద్ధతిలో వెళ్లేలా చూస్తూ, ఓవర్‌టేక్ చేసి ట్రాఫిక్ జామ్ కాకుండా చర్యలు తీసుకుంటున్నారు. ఈ సందర్భంగా సీఐ జయచంద్ర మాట్లాడుతూ బ్రిడ్జి పనులు పూర్తయ్యే వరకు వాహనదారులు పోలీసులకు సహకరించాలని కోరారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించి, రద్దీ సమయంలో సంయమనంతో వ్యవహరించడం ద్వారా ఇబ్బందులను అధిగమించవచ్చని ఆయన సూచించారు.

# మనబడి- జ్ఞాన బాట ర్యాలీ

## ఎంఈఓ శైలజ



**స్వర్ణ సాగరం ఓజిలి ఏప్రిల్ 13:**

జిల్లా విద్యాశాఖ అధికారి వారి ఆదేశాల మేరకు మనబడి -జ్ఞాన బాట తొలిఅడుగు- మన ప్రభుత్వ బడిలో వేయాలనే సంకల్పంతొ ప్రభుత్వం చేపట్టిన విద్యా వారోత్సవాలు ర్యాలీ కార్యక్రమం సోమవారం ఎంఈఓ శైలజ నిర్వహించారు. ఓజిలి గ్రామంలో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ ఈ నెల10 వ తేదీ నుండి 18 లొ భాగంగా ఈ రోజు మండల విద్యాశాఖ తరపున విద్యార్థులు మరియు ఉపాధ్యాయులతో కలసి ర్యాలీ ని నిర్వహించడం జరిగింది. మండలంలోని అన్నీ పాఠశాలలు కూడా విద్యావారోత్సవాలను నిర్వహించి, 5 సంవత్సరాల లోపు పిల్లలందరిని ప్రభుత్వ పాఠశాలలో చేరునట్లుగా ప్రోత్సాహిశీచాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు, ఉన్నత పాఠశాల హెచ్ఎం, మరియు ఉపధ్యాయులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు సైకిల్ పంపిణీ చేసిన పట్టణ టిడిపి అధ్యక్షులు షేక్ రఫీ




**స్వర్ణ సాగరం (నాయుడుపేట) ఏప్రిల్ 13.**

నాయుడుపేట మున్సిపాలిటీ పరిధిలోని ఎల్.ఏ సాగరం ఎస్సీ కాలనీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలోని ఇద్దరు విద్యార్థులకు 786 సేవా సంఘం ఆధ్వర్యంలో ఆ సంఘం అధ్యక్షులు,పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు షేక్ రఫీ ఉచితంగా సైకిళ్లు పంపిణీ చేశారు.పాఠశాల హాజరు మార్కులు ప్రవర్తన ఆధారంగా ఉపాధ్యాయులు ఎంపిక చేసిన విద్యార్థులు దొండపూడి ఏంజెల్, చార్లీ కిరణ్ లకు సైకిళ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా షేక్ రఫీ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు.వచ్చే ఏడాది ప్రతి తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన ఇద్దరికి మొత్తం 10 మంది విద్యార్థులకు తిరుపతిలోని బ్లూ ల్యాండ్ వాటర్ పార్క్ విహారయాత్రకు తన సొంత నిధులతో పంపిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జ్ఞాన ప్రసన్న,ఉపాధ్యాయులు పాలేటి చంద్రయ్య,స్కూల్ పేరెంట్ కమిటీ చైర్మన్ సుబ్రహ్మణ్యం,వైస్ చైర్మన్ నజియా,786 సేవా సంఘం సభ్యులు షరీఫ్,మహమ్మద్,రాంకీ,విజయమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఎమ్మెల్యే డా.నెలవల విజయ శ్రీ పర్యటన వివరాలు.

**స్వర్ణ సాగరం (నాయుడుపేట)ఏప్రిల్ 13.**



సూళ్లూరుపేట శాసనసభ్యులు డాక్టర్ నెలవల విజయశ్రీ పర్యటన షెడ్యూల్ వివరాలు.

ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు సందర్భంగా మంగళవారం ఉదయం 9గంటలకు సూళ్లూరుపేట పట్టణంలోని రాఘవరెడ్డి కళ్యాణ మండపం పక్కన అంబేద్కర్ గ్రంథాలయం వద్ద అన్నదాన కార్యక్రమంలో పాల్గొంటారు.మరల ఉదయం 9:30గంటలకు సూళ్లూరుపేట పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొంటారు.ఉదయం 9:45 గంటలకు సూళ్లూరుపేట పట్టణంలో సూళ్లూరులోని బొగ్గుల కాలనీ నందు ఉచిత 2కే డబ్ల్యూ సోలార్ రూఫ్ టాప్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారు.ఉదయం 10:30 గంటలకు నాయుడుపేట పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొని,అనంతరం అన్నా క్యాంటీన్ వద్ద అన్నదానం కార్యక్రమంలో పాల్గొంటారు. సాయంత్రం 5గంటలకు పెళ్లకూరు మండలం రోసనూరు గ్రామ పంచాయితీ నందు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నూతన విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొంటారు.కావునకూటమి నాయకులు,కార్యకర్తలు, అభిమానులు మరియు అందరూ సకాలంలో,అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాలను విజయవంతం చేయవలసిందిగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుండి పిలుపునివ్వడం జరిగింది.

swarna sagaram_Swarna sagaram.qxd 4/13/2026 10:33 PM Page 4



# గ్రీవెన్స్ లో భూ సమస్యలపై ఫిర్యాదులు

**పెళ్లకూరు స్వర్ణసాగరం ఏప్రిల్ 13.**

మండల రెవెన్యూ కార్యాలయంలో సోమవారం జరిగిన గ్రీవెన్స్ డేలో వివిధ ప్రాంతాలకు చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు పలు భూ సమస్యలపై తహాసిల్దార్ హరికృష్ణకు ఫిర్యాదులు చేశారు. కొత్తూరు గ్రామంలో ఉన్న సర్వే నంబర్ 20-12పీ లో 13 సెంట్లు భూమిని కాలంగి కృష్ణయ్య వద్ద నుండి 10సెంట్లుకు 40వేలు అడ్వాన్సుగా చెల్లించి కొనుగోలుకు విక్రయ అగ్రిమెంటు చేసుకున్నాడు. అందులో మరో మూడు సెంట్లు సురాతి విశ్వమోహన్ 50వేలు అడ్వాన్స్ చెల్లించి విక్రయ అగ్రిమెంట్ చేసుకున్నారు. సదరు సర్వేనెంబర్ లో ఉన్న 13 సెంట్లు భూమిని శ్రీకాళహస్తి సబ్ రిజిస్టర్ కార్యాలయం నందు రిజిస్టర్ కాబడి సమ్మన వెంకట కృష్ణయ్యకు సమ్మన వెంకటేశ్వర్లకు వారసత్వంగా సంక్రమించి నాయుడుపేట సబ్ రిజిస్టర్ కార్యాలయం నందు సమ్మన మేనకకు రిజిస్టర్ కాబడినది. సదరు భూమిలో 10 సెంట్లు భూమి కాలంగి కృష్ణయ్య పేరుతోనే రిజిస్టర్ కాబడి ఉన్నది. బైనా హిమబిందు పేరుతో రిజిస్టర్ కాబడిన మూడు సెంట్లు భూమి సూరాతి విశ్వమోహన్ పేరుతో రిజిస్టర్ చేయబడి ఉన్నది. అయితే సదర భూమి ఇప్పటివరకు సంచి శరత్ కృష్ణ, సంచి భరత కృష్ణ పేరుతో నమోదు చేయబడి ఉండడం అన్యాయం అంటూ రెవెన్యూ అధికారులకు సునీల్ కుమార్ ఫిర్యాదు చేశారు.

**చెరువులో గ్రావెల్ రోడ్డుపై ఫిర్యాదు...**మండలంలోని చిల్లకూరు గ్రామంలో ఉన్న మన్నే మత్తెరు చెరువులో నిబంధనలకు విరుద్ధంగా తిరుపతికి చెందిన సుబ్రహ్మణ్యం రెడ్డి, ప్రసాద్ రెడ్డి అను వారు పౌల్ట్రీ నిర్మాణం వద్దకు వెళ్లేందుకు గ్రావెల్ రోడ్డు ఏర్పాటు చేసి ఉన్నట్లు గ్రామానికి చెందిన దువ్వూరు రాకేష్ రెడ్డి గ్రీవెన్స్ లో తహసీల్దార్ హరికృష్ణకు ఫిర్యాదు చేశారు. సర్వే నంబర్ 34-4లో ఒక ఎకరా, సర్వే నంబర్ 34-2లో 70 సెంట్లు మొత్తం1.70 ఎకరాలు



చెరువు భూమి ఆక్రమించి పౌల్ట్రీ నిర్మాణం చేస్తున్నట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. అంతేకాకుండా నిబంధనలకు విరుద్ధంగా పౌల్ట్రీ వద్దకు రాకపోకలు సాగించడం కోసం చెరువులో అడ్డంగా గ్రావెల్ రోడ్డు ఏర్పాటు చేసుకొని రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు ఫిర్యాదు చేశారు.

అదేవిధంగా గ్రామంలోని సర్వే నంబరు 20-4లో 46 సెంట్లు, సర్వే నంబర్21-6లో 30 సెంట్లు భూమిని జెండా మన్యం కింద అప్పట్లో గ్రామ పెద్దలు కాపులూరు శ్రీరాములు రెడ్డి, కాపులూరు సుందర్ రామిరెడ్డి కేటాయించడం జరిగిందని, తద్వారా వచ్చే ఆదాయంతో ప్రతి ఏటా జెండా మాను ఉత్సవాలు నిర్వహించే నట్లు తెలిపారు. అయితే గ్రామానికి చెందిన సత్యనారాయణ రెడ్డి సంబంధిత భూమిని రికార్డులు మార్చి అందులో సిమెంట్ ప్లాంట్ ఏర్పాటు చేసినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ విషయమై పూర్తిస్థాయిలో పరిశీలించి ఆక్రమణలకు గురైన జెండామాన్యం భూమిని విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా



గ్రామంలో ప్రభుత్వ నిధులతో ఏర్పాటు చేసిన షెడ్ లో గ్రామానికి చెందిన కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి వాటర్ ప్లాంట్ నిర్వహిస్తున్నట్లు గ్రీవెన్స్ లో పలువురు గ్రామస్తులు ఫిర్యాదు చేశారు. వాటర్ ప్లాంట్ ద్వారా గ్రామంలోని తెలుగుదేశం పార్టీ అనుచరులకు త్రాగునీరు సరఫరా చేయకుండా కేవలం సత్యనారాయణ రెడ్డి అనుచరులకు మాత్రమే త్రాగునీరు ఇస్తున్నట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. అందువల్ల ప్రభుత్వానికి సంబంధించిన వాటర్ ప్లాంట్ ను అధికారులు స్వాధీనం చేసుకుని గ్రామస్తులందరికీ త్రాగునీరు సరఫరా చేసేలా చర్యలు చేపట్టాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు మురళి రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు పేరం రమేష్ నాయుడు, పేరు మధు నాయుడు, కందంపూడి శివకుమార్, చైతన్య కృష్ణారెడ్డి, లోకేష్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## భవిష్యత్తులో కీలక కేంద్రంగా ఎదిగే సామర్థ్యం రేణిగుంట కే - ఎం జీ రెడ్డి

**రేణిగుంట స్వర్ణ సాగరం ఏప్రిల్ 13**



రేణిగుంట పట్టణం అన్ని రంగాలలో వేగంగా అభివృద్ధి చెందుతూ, భవిష్యత్తులో కీలక కేంద్రంగా ఎదగగల సామర్థ్యం ఉన్న ప్రాంతమని పట్టణ యువ నాయకుడు ఎంజీ రెడ్డి తెలిపారు.రేణిగుంటలో ఉన్న అంతర్జాతీయ విమానాశ్రయం, ప్రముఖ రైల్వే జంక్షన్, అలాగే అభివృద్ధి చెందుతున్న ఇండస్ట్రియల్ కారిడార్ కారణంగా ఈ ప్రాంతం రాష్ట్రంలోనే ప్రత్యేక గుర్తింపు పొందిందని ఆయన పేర్కొన్నారు. రవాణా, పారిశ్రామిక మరియు వాణిజ్య రంగాల్లో ఉన్న ఈ బలమైన మౌలిక వసతులు రేణిగుంటను మరింత అభివృద్ధి దిశగా తీసుకెళ్తున్నాయని అన్నారు.అదేవిధంగా రేణిగుంట పరిసర ప్రాంతాల్లో ఇంజనీరింగ్ కాలేజీలు, మెడికల్ కాలేజీలు విస్తృతంగా ఉండటం వల్ల విద్యా మరియు వైద్య రంగాల్లో కూడా ఈ ప్రాంతం వేగంగా అభివృద్ధి చెందుతోందని తెలిపారు. విద్యార్థులకు, ప్రజలకు మెరుగైన అవకాశాలు, సదుపాయాలు అందుబాటులోకి వస్తున్నాయని అన్నారు.అలాగే రేణిగుంటలో పెరుగుతున్న జనాభాను కూడా అధికారులు ప్రత్యేకంగా పరిగణనలోకి తీసుకోవాలని ఆయన కోరారు. పెరుగుతున్న జనాభా, విస్తరిస్తున్న నగరీకరణ దృష్ట్యా ఈ ప్రాంతానికి ప్రత్యేక పరిపాలనా ప్రాముఖ్యత ఇవ్వాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ నేపథ్యంలో రేణిగుంటను ప్రత్యేక నియోజకవర్గంగా ఏర్పాటు చేయడానికి అవసరమైన అన్ని అర్హతలు ఈ ప్రాంతానికి ఉన్నాయని అధికారులు సమగ్రంగా పరిశీలించి గుర్తించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఎంజీ రెడ్డి మాట్లాడుతూ ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్, రైల్వే జంక్షన్, ఇండస్ట్రియల్ కారిడార్, అలాగే విద్యా మరియు వైద్య రంగాల్లో ఉన్న బలమైన వసతులు, పెరుగుతున్న జనాభా,ప్రజల అవసరాలు, ప్రాంతీయ అభివృద్ధి అవకాశాలను దృష్టిలో ఉంచుకొని అధికారులు సానుకూలంగా స్పందించి తగిన నిర్ణయం తీసుకోవాలని ఆయన కోరారు. రేణిగుంట భవిష్యత్తు కోసం సమగ్ర అభివృద్ధి దిశగా ఇది ఒక ముఖ్యమైన అడుగు అవుతుందని తెలిపారు.

## నేడు మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య పర్యటన వివరాలు.

**సూళ్లూరుపేట నియోజకవర్గం వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ పిలుపు...**

**స్వర్ణ సాగరం (నాయుడుపేట) ఏప్రిల్ 13.**



రేపు అనగా 14వ తేదీన ఉదయం 9:00 గంటలకునాయుడుపేట లో మాజీ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుండి బయలుదేరి నాయుడుపేట బస్టాండ్ వద్ద ఉన్న బడుగు, బలహీన వర్గాల ఆరాధ్య దైవం, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా మాజీ శాసనసభ్యులు మరియు నియోజకవర్గ ఇన్చార్జ్ కిలివేటి సంజీవయ్య నేతత్వంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అనిపించడం జరుగు తుంది...కావున వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులకు ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, డివిజన్, మండల స్థాయి నాయకులు, మాజీ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకులు అందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగావై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీసూళ్లూరుపేట నియోజకవర్గంమాజీ ఎమ్మెల్యే నాయుడుపేటలో ఉన్న క్యాంపు కార్యాలయం నుండి పిలుపునివ్వడం జరిగింది...

## శ్రీ కామాక్షితాయి సమేత సంగమేశ్వర స్వామి కళ్యాణానికి ఏర్పాట్లు సిద్ధం

**కారు పార్కింగ్ స్థలం సిద్ధం చేయించిన ఎస్ఐ శివ రాకేష్**

**మనుబోలు, స్వర్ణసాగరం:**



మనుబోలకు దక్షిణంగా కండలేరు గట్టున మంగళవారం ఉదయం జరగనున్న శ్రీ కామాక్షితాయి సమేత సంగమేశ్వర స్వామి కళ్యాణానికి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. సోమవారం రోజు అక్కడ దేవాలయం ప్రాంగణంలో పందిళ్లు వేసే సారు. అలాగే జిల్లాలో నలుమూలల నుంచి వివిధ స్టాల్స్ సిద్ధం చేస్తున్నారు. ఎస్ఐ శివ రాకేష్ ఉదయం సంగమేశ్వర దేవాలయం ప్రాంగణంలోకి కార్లు మోటార్ సైకిల్ వెళ్ళ కుండా రోడ్డు పక్కన పొలంలో పార్కింగ్ చేసేందుకు స్థలం కేటాయించారు. కళ్యాణ తిలకించేందుకు కారులో వచ్చిన వాళ్లు ఇక్కడే పార్కింగ్ చేయాలని ఎస్ఐ సూచించారు.

## బుచ్చి మార్కెట్ కాంప్లెక్స్ సిఎం చంద్రబాబు నాయుడు గారికి అంకితం

**కోవూరు, స్వర్ణ సాగరం, ఏప్రిల్ 13:**



సంపన్నులను సమాజసేవలో భాగస్వాములు చేయాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి పి4 సంకల్పానికి బుచ్చిరెడ్డిపాళెం పట్టణ మార్కెట్ కాంప్లెక్స్ సజీవసాక్ష్యమని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు. ప్రజలతో మమేకమై ప్రజా సమస్యలు తెలుసుకునే కార్యక్రమంలో భాగంగా బుచ్చిరెడ్డిపాళెం పట్టణానికి సోమవారం విచ్చేసిన ఆమె ముందుగా ఆర్టీసీ బస్టాండ్ ను సందర్శించి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు ప్రయాణీకులు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారితో మాట్లాడుతూ గతంలోలా చెన్నూరు బస్టాండ్ వద్ద బస్సులు ఆపే విధంగా తగు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం చెన్నూరు బస్టాండ్ ను సందర్శించిన ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ట్రాఫిక్ కు అంతరాయం లేకుండా బస్సులు ఆపే విధంగా చర్యలు తీసుకోవాలని స్థానిక పోలీసు అధికారులను ఆదేశించారు. పి4 కార్యక్రమంలో భాగంగా నిర్మించిన నూతన మార్కెట్ కాంప్లెక్స్ను సందర్శించి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి జన్మదినాన్ని పురస్కరించుకొని బుచ్చిరెడ్డిపాళెం

## ప్రాణ రక్షణపై పోలీసుల ఫోకస్



**బాపట్ల**

బాపట్ల పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణపై పోలీసులు కట్టుదిట్టంగా చర్యలు చేపట్టారు. జిల్లా ఎస్పీ బి. ఉమా మహేశ్వరరావు ఆదేశాల మేరకు, డిఎస్పీ చంద్రమౌళి పర్యవేక్షణలో పట్టణ సీఐ రాంబాబు గడియార స్తంభం వద్ద విస్తృతంగా వాహనాల తనిఖీలు నిర్వహించారు.

ఈ తనిఖీలలో వాహనదారుల డ్రైవింగ్ లైసెన్సులు, రిజిస్ట్రేషన్ పత్రాలు, ఇన్సూరెన్స్ ధ్రువపత్రాలను పరిశీలించారు. సరైన పత్రాలు లేని వారికి అవగాహన కల్పించడంతో పాటు, నిబంధనలు ఉల్లంఘించిన వారికి జరిమానాలు విధించారు.సీఐ రాంబాబు మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలి, కారు నడిపేవారు సీటు బెల్ట్ పెట్టుకోవాలి అన్నారు. ప్రమాదాల సమయంలో ఇవి ప్రాణరక్షణకు సహాయపడతాయని తెలిపారు. ప్రతి వాహనంలో ఫస్ట్ ఎయిడ్ కిట్ ఉండాలని సూచించారు.అలాగే మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని, నిబంధనలు ఉల్లంఘిస్తే తల్లిదండ్రులపై కూడా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ తనిఖీలు ప్రజల భద్రత కోసమేనని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐ విజయ్ కుమార్, మహిళా ఎస్సై నస్రీన్, హెడ్ కానిస్టేబుల్ విక్టర్ తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ పై విమర్శలు

**చిలకలూరిపేట**

పల్నాడు జిల్లా చిలకలూరిపేటలో పదవీకాలం ముగిసిన టీడీపీ సర్పంచులు, వార్డు మెంబర్లకు నిర్వహించిన సన్మాన సభలో ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గతంలో స్థానిక ఎన్నికల్లో విజయాన్ని సాధించేందుకు అప్పటి పాలకులు అరాచకాలు, అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని విమర్శించారు.

రాష్ట్రాన్ని వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి వంటి నాయకత్వం నుంచి కాపాడేందుకు నారా చంద్రబాబు నాయుడు వంటి అనుభవజ్ఞుడు పోరాడాల్సి రావడం బాధాకరమని పేర్కొన్నారు. వైసీపీ ప్రభుత్వ విధ్వంసకర విధానాలను ఎదుర్కొని గెలిచిన టీడీపీ సర్పంచులు ప్రజల మన్ననలు పొందారని అన్నారు.రాబోయే స్థానిక ఎన్నికల్లో టీడీపీ విజయం నల్లేరుపై నడకలా ఉండాలని ఆశాభావం వ్యక్తం చేశారు. బహు నాయకత్వం వల్ల ప్రజలకు నష్టం జరిగి అభివృద్ధి కష్టమవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. గత రెండేళ్లలో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల ఆధారంగా ప్రజల ముందుకు వెళ్లి గర్వంగా ఓట్లు అడగవచ్చని తెలిపారు.అలాగే, టీడీపీపై ద్వేషంతో వైసీపీ తమ సొంత పార్టీ సర్పంచులను కూడా ప్రజల్లో డమ్మీలుగా మార్చిందని ఆరోపించారు. వైసీపీ అంటేనే దోపిడీ, అవినీతికి మారుపేరని విమర్శిస్తూ, ప్రజలు వచ్చే ఎన్నికల్లో సరైన నిర్ణయం తీసుకుంటారని విశ్వాసం వ్యక్తం చేశారు.

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా జిల్లావ్యాప్తంగా ఘనంగా ప్రారంభమైన "అరైవ్ అలైవ్" అవగాహనా.

**జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, ఐపీఎస్ ఆదేశాలతో**

**గ్రామ సభల ద్వారా ప్రజలకు అవగాహన.**



**వికారాబాద్, ఏప్రెల్,13**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల లి"ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక"లిలో భాగంగా, రోడ్డు ప్రమాదాల నివారణే ధ్యేయంగా ఏప్రిల్ 13 నుండి 18 వరకు నిర్వహించనున్న "అరైవ్ అలైవ్" (ూతీతీఱజవ ాశ్రీఱజవ) కార్యక్రమాలు జిల్లాలో ఘనంగా ప్రారంభమయ్యాయి. జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, ఐపీఎస్ ప్రత్యేక ఆదేశాల మేరకు, మొదటి రోజున జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో పోలీస్ అధికారులు వివిధ శాఖల అధికారులతో కలిసి గ్రామ సభలను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలకు రహదారి నిబంధనలపై సమగ్ర అవగాహన కల్పించడమే కాకుండా, ప్రమాద రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా ధారూర్, దౌల్తాబాద్, కోడంగల్, పరిగి, తాండూర్ టౌన్, తాండూర్ రూరల్ (కరంకోట్), దోమ, మోమిన్ పేట, బంట్వారం, మార్పల్లి, చెంగోముల్, నవాబ్ పేట, కుల్కచర్ల, వికారాబాద్, దుద్యాల్ మరియు యాలాల పోలీస్ స్టేషన్ల పరిధిలో అధికారులు గ్రామ సభలు నిర్వహించి రోడ్డు భద్రతా కమిటీలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ధారూర్,మోమిన్ పేట్ పోలీసులు రహదారి పొదలను తొలగించగా, పరిగిలో నూతన బారికేడ్లను ప్రారంభించారు.దూద్యల జంక్షన్ వద్ద భద్రతా చర్యలకై ప్రతిపాదనలు సిద్ధం చేశారు. వికారాబాద్, అనంతగిరిపల్లి, అత్తెల్లి ప్రాంతాల్లో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి, స్టేషనరీ పంపిణీ చేస్తూ ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించారు. కుల్కచర్ల మండలం బందేన్ కిచెర్లలో జరిగిన గ్రామ సభలో జిల్లా కలెక్టర్ స్వయంగా పాల్గొని కమిటీ సభ్యులకు దిశానిర్దేశం చేశారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో వాట్సాప్ గ్రూపుల ద్వారా ప్రజలను చైతన్యపరుస్తూ, ప్రమాద రహిత జిల్లాగా మార్చేందుకు పోలీసులు కృషి చేస్తున్నారు.

## కొడంగల్ మున్సిపల్ రెండో వార్డు కౌన్సిలర్ వాణిశ్రీ మధుసూదన్ యాదవ్ దంపతులకు సన్మానం

**ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా యాదవ సంఘం అధ్యక్షులు వెంకట నరసయ్య**

**కొడంగల్ మున్సిపల్, ఏప్రెల్,13**



కొడంగల్ మున్సిపల్ రెండవ వార్డ్ కౌన్సిలర్ ఆర్ వాణిశ్రీ మధుసూదన్ యాదవ్ దంపతులను సన్మానించిన ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా యాదవ సంఘం అధ్యక్షులు వెంకట నరసయ్య యాదవ్ సోమవారం బిసి రిజర్వేషన్ల పితామహుడు బిపి మండల్ వర్ధంతి సందర్భంగా మహబూబ్ నగర్ పట్టణంలో. బీపీ మండల విగ్రహావిష్కరణ కార్యక్రమంలో కొడంగల్ మున్సిపల్ రెండవ వార్డ్ కౌన్సిలర్ వాణిశ్రీ మధుసూదన్ యాదవ్ దంపతులను ఘనంగా సన్మానించిన ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా యాదవ సంఘం అధ్యక్షులు వెంకట్ నరసయ్య